తులసీనగర్‌లోని సమస్యలు పరిష్కరించాలి



కార్పొరేటర్‌కు వినతిపత్రం ఇస్తున్న తులసీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

అల్లాపూర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగంను తులసీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం కలిశారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీలో విద్యుద్దీపాలు వెలగకపోవడం, బ్లాక్-ఏ, బ్లాక్-బి లలో తాగునీటి సరఫరాలో తక్కువ ప్రెషర్ వంటి సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకిత్, విజయ్, దామోదర్ నేత, వెంకట రమణాచారి, శ్రీను, రామారావు, కృష్ణారావు, మోహిత్, శ్రీకాంత్, కిషోర్ పాల్గొన్నారు.

నేడు జేఎన్‌టీయూలో రేణుకా ఎల్లమ్మ బోనాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్ రేణుకా ఎల్లమ్మ బోనాలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి క్యాంపస్ రెసిడెంట్ క్వార్టర్స్ నుంచి ఉద్యోగులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. బ్యాండ్ మేళాల మధ్య పోతు రాజుల విన్యాసాలు ఉంటాయన్నారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నసమారాధన ఉంటుందని తెలిపారు. ఉద్యోగులు, విద్యార్థులు హాజరై బోనాల వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

బీసీ జాబితా నుంచి తొలగించిన కులాలను తిరిగి చేర్చాలి

- టీపీసీసీ లేబర్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మీనారాయణ



కూకట్‌పల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుంచి వలస వచ్చిన తూర్పు కాపులతో సహా 27 కులాలను బీసీ జాబితాలో చేర్చాలని టీపీసీసీ లేబర్‌సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాష్ట్ర తూర్పుకాపు సంఘం ఉపాధ్యక్షుడ గోకర్ల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మూసాపేటలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది తూర్పుకాపులు గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలలో స్థిరపడ్డారని, వారిని బీసీ జాబితా నుంచి తొలగించడంతో రిజర్వేషన్‌లు అందకపోవడంతో వారి కుటుంబాలు నష్టపోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్ణయాలపై పునరాలోచించి అర్హులైన వారందరినీ తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని కోరారు. దీనిపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 మాసాలు పూర్తయిందని, వీలైనంత త్వరగా ఆ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జ్యోతిష్యాన్ని ముందు తరాలకు అందించాలి



జ్యోతిష్య మేళాలో పాల్గొన్న కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ శశిరాజ్ మెహతా

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): కామాక్షి బ్రాహ్మణ సంఘం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రలాజికల్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిజాంపేట్ రోడ్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం జ్యోతిష్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ శశిరాజ్ మెహతా మాట్లాడుతూ.. జ్యోతిష్యం ప్రాచీన సంస్కృతి అని, విశ్వవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. జ్యోతిష్యాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వేల ఏళ్ల క్రితమే జ్యోతిష్య శాస్త్రం ఎన్నో అంశాలకు పరిష్కారం చూపినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 మంది జ్యోతిష్య శాస్త్ర నిపుణుల బృందం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను, విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి, సంఘం ప్రతినిధులు రమణి, కల్యాణి, దుర్గాభవాని, జయశ్రీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు పరిశీలన



కొత్తగా వేసిన రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శనివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టివేయాలని, వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, బ్రహ్మానందగౌడ్, పీఎల్ ప్రసాద్, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు.. వెంటనే బదిలీలు

- కూకట్‌పల్లి పీఎస్‌లో రెండేళ్లలో ఐదుగురు ఎస్‌హెచ్‌వోల మార్పు
- నెలల వ్యవధిలోనే బదిలీలు చేయడంపై చర్చ



కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఏం జరుగుతోంది? నెలల వ్యవధిలోనే ఎస్‌హెచ్‌వో (స్టేషన్ హౌజ్ ఆఫీసర్) బదిలీలు ఏంటి? స్టేషన్‌పై పట్టు సాధించాలంటే కనీసం 3-6నెలల సమయం పడుతుంది. అవగాహన తెచ్చుకునేలోపే సదరు ఎస్‌హెచ్‌వో బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. బాలానగర్ జోన్ పరిధిలోని కూకట్‌పల్లి పీఎస్‌లోనే ఇలా జరగడానికి గల కారణాలు ఏంటి? ఇక్కడకు వచ్చే ఎస్‌హెచ్‌వో ఎన్ని రోజులు ఉంటారో చెప్పలేని పరిస్థితి నెలకొంది.

ఏడాది పూర్తి కాకుండానే..

ఒకరు పూర్తిస్థాయిలో విధులు నిర్వహించాల్సిన రెండేళ్ల కాలంలో ఏకంగా ఐదుగురు ఎస్‌హెచ్‌వోలు వచ్చారు. బాస్‌లకు మెచ్చే, నచ్చిన ఎస్‌హెచ్‌వో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఒక్కరు కూడా లేరా? ఉన్నవారిని వారికి అనుకూలంగా మార్చుకోవడంలో విఫలం అవుతున్నారా? అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నెల 3న సైబరాబాద్ కమిషనరేట్‌లో బదిలీలు చేస్తూ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వుల్లో కూకట్‌పల్లిలో పనిచేస్తున్న పి.రాజేష్ ఉన్నారు. ఆయన ఈ ఏడాది ఫిబ్రవరి 10న బాధ్యతలు చేపట్టగా జూలై 3న రాజేంద్రనగర్ సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. అంతకుముందు కొత్తపల్లి ముత్తు 2024 జూన్ 30 నుంచి 2025 ఫిబ్రవరి 10న బదిలీ, డి.కృష్ణ మోహన్ 2024 జనవరి 5న బాధ్యతలు స్వీకరించి అదే ఏడాది జూన్ 30న బదిలీ, ఎం.సురేందర్ 2023 ఏప్రిల్ 21న బాధ్యతలు స్వీకరించి 2024 జనవరి 5న బదిలీ అయ్యారు. తాజాగా కె.వెంకట సుబ్బారావు ఈ నెల 5న బాధ్యతలు చేపట్టారు. గత నలుగురు ఎస్‌హెచ్‌వోల బదిలీలను పరిశీలిస్తే ఏ ఒక్కరూ ఏడాది కాలం పూర్తి చేసుకోలేదు. తాజాగా వచ్చిన ఎస్‌హెచ్‌వో పూర్తికాలం పనిచేస్తారా? నెలల వ్యవధిలోనే బదిలీ అవుతారా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. పూర్తిస్థాయి ఎస్‌హెచ్‌వో దొరికే వరకు ఇలానే బదిలీలు ఉంటాయన్న చర్చ జోరుగా నడుస్తోంది.



ఎస్‌హెచ్‌వోలు పనిచేసిన కాలం పట్టిక

పెద్దలకు రాచమర్యాదలు చేయనందుకేనా?

కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో సంపన్న వర్గాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇక్కడ నిర్మించే హైరైజ్ భవనాల్లో నిత్యం ప్రమాదాలు సర్వసాధారణం. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్న క్రమంలో చనిపోవడం ఇక్కడ సర్వసాధారణమైంది. గేటెడ్ కమ్యూనిటీల్లో పేకాట స్థావరాలు, వ్యభిచారం, గంజాయి, హత్యలు, అత్యాచారాలు వంటివి జరుగుతూనే ఉన్నాయి. ఒక్కోసారి బాధితులు రాజకీయ, ప్రభుత్వ పెద్దలు, పోలీస్ ఉన్నతాధికారుల వద్దకు పంచాయతీలు వెళ్తుంటాయి. కానీ ఇక్కడి ఎస్‌హెచ్‌వో తీసుకునే నిర్ణయం పెద్దలకు రుచించకపోవచ్చు. విధి నిర్వాహణలో పక్కా ఆధారాలు ఉన్నప్పుడు అరెస్ట్ చేయడం, కోర్టులో హాజరుపర్చడం చేస్తుంటారు. ఇటువంటి కేసుల్లో పోలీస్ ఉన్నతాధికారులు చెప్పినట్లు నడుచుకోకపోతేనే ఇలాంటి బదిలీలు ఉంటాయని చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా విధి నిర్వాహణలో తన పని తాను చేసుకుంటూ పోయినా పోలీస్ బాస్‌కు నచ్చకపోతే వేటు తప్పదని కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో వరుసగా జరుగుతున్న బదిలీలను బట్టి అర్థం చేసుకోవచ్చు.

కూకట్‌పల్లిలోనే ఎందుకు ఇలా?

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పరిధిలోని కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వోల బదిలీల ప్రక్రియ తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కనీసం బదిలీకి ముందు సదరు ఎస్‌హెచ్‌వో పనిచేసిన కాలం, ఆరోపణలు ఏమైనా ఉన్నాయా అన్నది ఆలోచించకుండా సంతకం చేసేస్తారా? డీసీపీ ఇచ్చే నివేదికపైనే ఆధారపడి పనిచేస్తున్నారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. రెండేళ్లు పనిచేసిన తర్వాత ట్రాన్స్‌ఫర్ అనేది సాధారణమే. కానీ కూకట్‌పల్లిలో మాత్రం కనీసం ఆరు నెలలు గడవకముందే బదిలీలు చేయడంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ తీవ్ర విమర్శల పాలవుతున్నారు. తప్పు చేస్తే మెమో ఇవ్వడం, సస్పెన్షన్ అయితే ఒకే కానీ ఇక్కడ అలాంటివేమీ లేదు. 2020 నుంచి ఐదుగురు ఎస్‌హెచ్‌వోలు ఇక్కడకు వచ్చారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఒక్కో ఎస్‌హెచ్‌వో అయితే పూర్తిస్థాయిలో ఎస్సైలకు సెక్టార్లు కేటాయించే సమయం కూడా ఇవ్వకుండా రాత్రి సమయాల్లో బదిలీ ఉత్తర్వులు ఇస్తూ సైబరాబాద్ సీపీ తీసుకుంటున్న సంచలన నిర్ణయాలు అభాసుపాలవుతున్నాయి.

'జీవిత పాఠాలు నేర్పేది వైఫల్యాలే'



కార్యక్రమంలో పాల్గొన్న దేబ్‌జానీ ఘోష్ తదితరులు

హైదరాబాద్ సిటీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): ప్రయత్నించి విఫలం కావడం తప్పుకాదని, వైఫల్యాలే ఎక్కువగా జీవిత పాఠాలు నేర్పుతాయని నీతి ఆయోగ్ సభ్యురాలు, నీతి ఫ్రంటైర్ టెక్ హబ్ చీఫ్ ఆర్కిటెక్ట్, మాజీ నాస్కామ్ ప్రెసిడెంట్ దేబ్‌జానీ ఘోష్ అన్నారు. గచ్చిబౌలి గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీహెచ్) 24వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. బీటెక్ సీఎస్‌ఈలో గోల్డ్ మెడల్ సాధించిన వినీత్ భట్, బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు సాధించిన రేవంత్ కుమార్ గుండంలకు పతకాలు అందించారు. కంప్యుటేషన్ ఇన్ నేచురల్ సైన్స్‌లో పరిశోధన పత్రాలు అందజేసిన పీహెచ్‌డీ విద్యార్థి ప్రదీప్‌కుమార్‌కు బన్యన్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జీవితంలో ఓ లక్ష్యం ఉండాలన్నారు. తాను విదేశాల నుంచి స్వదేశానికి వచ్చి గ్రామీణ స్థాయికి టెక్నాలజీని చేర్చాలన్న లక్షంతో పనిచేశానని గుర్తు చేసుకున్నారు. నేటి టెక్నాలజీ యుగంలో సోషల్ నెట్‌వర్క్ ముఖ్యమే కానీ, దానికన్నా ఎక్కువగా మానవ సంబంధాలకు విలువ ఇవ్వాలని సూచించారు. గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశోక్ ఘున్‌ఘున్‌వాలా మాట్లాడుతూ.. సమాజాన్ని చూసి నేర్చుకుంటూ ప్రయాణం కొనసాగించాలన్నారు. ప్రొఫెసర్ పీజే నారాయణన్, సైబర్ సెక్యూరిటీ నిపుణులు సందీప్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.



బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే కృష్ణారావును ఆహ్వానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

17న దేవీనగర్ పోచమ్మ ఆలయంలో బోనాలు

కూకట్‌పల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో నిర్వహించే దేవినగర్ పోచమ్మ బోనాల వేడుకలను ఈ నెల 17న వైభవంగా నిర్వహిస్తున్నామని దేవాలయ కమిటీ సభ్యులు రాంచందర్‌రావు, తులసీరావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి బోనాల ఉత్సవాలకు రావాలని వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు జూపల్లి లక్ష్మీనారాయణ, మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 28, బెండకాయ 45, పచ్చిమిర్చి 60, బజ్జి మిర్చి 55, కాకరకాయ 38, బీరకాయ 38, క్యాబేజీ 18, బీన్స్ 90, క్యారెట్ 40, గోబి పువ్వు 30, దొండకాయ 35, చిక్కుడుకాయ 75, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 25, క్యాప్సికం 80, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 20, పొట్లకాయ 18, కంద 45, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 26, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడదుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్పల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకర కాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

- ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి
- సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల



మహాధర్నాలో అభివాదం చేస్తున్న ఎంపీలు ఆర్ కృష్ణయ్య, ఈటల

కవాడిగూడ, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి.. దాని స్థానంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పలువురు రాజకీయ పార్టీ నేతలు, వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాకు ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా తన గొంతు వినిపిస్తానన్నారు. ఈటల మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయకపోతే ప్రభుత్వాలు స్తంభించిపోయే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో మార్పు రావాలన్నారు. రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికలలోపే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.



ఉద్యమకారుల జేఏసీ నూతన కమిటీ సభ్యులతో శంకరమ్మ

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

- అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

రాంనగర్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డును రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ డిమాండ్ చేశారు. గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఉద్యమకారుల జేఏసీ చైర్మన్‌గా సుల్తాన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా సోమన్న, క్రిష్టోఫర్, ఉపాధ్యక్షులుగా రషీద్, స్వరూప, యాదయ్య, కార్యదర్శులుగా మోత్కురి మల్లేష్, అంబాల రామారావు, కళాకారుల విభాగం అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా ఫక్రుద్దీన్, జర్నలిస్టు విభాగం అధ్యక్షుడిగా రాజు, ఆర్టీసీ విభాగం నాయకులుగా జానకి, విద్యార్థి విభాగం నాయకులు శిరీషతోపాటు 50 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరైన శంకరమ్మ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జేఏసీ చైర్మన్ సుల్తాన్‌యాదగిరి అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉద్యమకారుల డిమాండ్ల కోసం పోరాటం చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్ర ఉద్యమకారుల జేఏసీ నూతన చైర్మన్ సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ, ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పెన్షన్ ఇవ్వాలన్నారు. ఉచిత వైద్యం, ప్రయాణ సౌకర్యం కల్పించాలని, వెయ్యి కోట్లతో ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పార్కు చేసిన బైకుల చోరీ.. మహారాష్ట్రలో విక్రయాలు

దొంగను పట్టించిన సీసీ కెమెరా

అడ్డగుట్ట, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : పార్కు చేసి ఉన్న బైకుల చోరీలకు పాల్పడుతున్న దొంగను గోపాలపురం పోలీసులు అరెస్టు చేయగా మరో దొంగ పరారీలో ఉన్నాడు. నిందితుడి నుంచి 13 బైకులను స్వాధీనం చేసుకున్నారు. గోపాలపురం పోలీస్‌స్టేషన్ సీఐ మధుకుమార్, క్రైమ్ సీఐ అభిషేక్‌లు మీడియాతో మాట్లాడుతూ సికింద్రాబాద్‌లోని గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో ఇమ్రాన్ అనే వ్యక్తి తన బైక్‌ను ఇంటి ముందు పార్కు చేసి కొద్దిసేపటి తర్వాత బయటికి రాగా బైకు కనిపించకపోవడంతో బాధితుడు 10వ తేదీన గోపాలపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును చాలెంజ్‌గా తీసుకున్న క్రైమ్ సీఐ అభిషేక్‌తో పాటు క్రైమ్ కానిస్టేబుళ్లు నేరం జరిగిన ప్రదేశంలో సీసీ కెమెరాలను పరిశీలించగా మహారాష్ట్ర బిలోలి ఖడ్గం గ్రామానికి చెందిన బలిరాం హన్మంత్(21)తో పాటు అజయ్ అనే వ్యక్తి బైకు చోరీ చేసినట్లు కనిపించడంతో వెంటనే బలిరాం హన్మంత్ కదలికలపై నిఘా పెట్టారు. నిందితుడు బలిరాం హన్మంత్ తన ఊరిలో ఉన్నట్లు తెలుసుకున్న క్రైమ్ కానిస్టేబుళ్లు చాకచక్యంగా నిందితుడిని పట్టుకొని హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 1, మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో 3, కూకట్‌పల్లిలో 3, గాంధీనగర్ 1, చర్లపల్లి 1, అల్లాపూర్ 1 నగరంలోని పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పార్కు చేసి ఉన్న బైకులను మారు తాళలతో తీసి చోరీ చేసినట్లు విచారణలో నేరం ఒప్పుకున్నాడు.

ఈ బైకులను తక్కువ ధరకు మహారాష్ట్ర తన సొంత ఊర్లో విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఇతనికి సహకరించిన అజయ్ అనే నిందితుడు పరారీలో ఉన్నాడని డీఐ తెలిపారు. నిందితుడి నుంచి 13 బైకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పరారీలో ఉన్న అజయ్ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

కల్తీ కల్లు.. ఇంకా ఎక్కడెక్కడ?

కూకట్‌పల్లి పరిసరాల్లో అధికారుల తనిఖీలు



ఇందిరానగర్‌లోని కల్లు దుకాణం

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో కల్లు దుకాణాలపై ప్రభుత్వ అధికార యంత్రాంగం దృష్టి సారించింది. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటికే తొమ్మిది మంది చనిపోవడం, బాలానగర్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో వేణుకుమార్‌పై సర్కారు సస్పెన్షన్ వేటు వేయడంతో ఇతర శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎక్సైజ్ శాఖతో పాటు, పోలీస్ శాఖలో లా అండ్ ఆర్డర్, ఎస్‌వోటీ, ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, నార్కోటిక్స్, విజిలెన్స్ అధికారుల మొద్దు నిద్రపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్లు తాగి చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్స్ ఎస్‌హెచ్‌వోలతో పాటు ఆయా సెక్టార్ల ఎస్సైలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. హైదర్‌నగర్, సర్దార్ పటేల్‌నగర్, ఇందిరానగర్‌లో కల్లు దుకాణాలు అన్నీ ఒకే వ్యక్తి నిర్వాహణలో సాగుతున్నాయి. సదరు వ్యక్తి అధికార పార్టీలో ఉండటంతో అప్పుడప్పుడు కల్లు దుకాణాలపై ఫిర్యాదులు చేసినా పోలీస్‌లు పట్టించుకునేవారు కాదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

గతంలోనూ ఇద్దరి మృతి


నిత్యం కల్లు కాంపౌడ్స్‌లో గొడవలు జరుగుతున్నా పెట్రోలింగ్ పోలీసులు అటువైపు కన్నెత్తి చూడరని స్థానికులు చెబుతున్నారు. ఒక్క ఇందిరానగర్ దుకాణంలో కల్లు తాగి నలుగురు చనిపోవడంతో ఆ పరిసర ప్రాంతాల్లోని బస్తీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏడేళ్ల క్రితం హైదర్‌నగర్ కల్లు దుకాణంలో కల్తీ కల్లు తాగి ఇద్దరు మృతి చెందినా సమస్య పెద్దది కాకుండా పోలీస్‌లను మేనేజ్ చేశారని చెబుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ నిర్వాహకులు వ్యాపారం చేస్తుంటారని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు తెలుసు. కల్తీకల్లు వ్యాపారం సాగిస్తున్న సదరు నిర్వాహకుడు ఇచ్చే ఆమ్యామ్యాలకు లోబడి అధికారులు ఎవ్వరూ సదరు దుకాణాల వైపు వెళ్లరని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైదర్‌నగర్ ప్రాంతం కేపీహెచ్‌బీ పీఎస్, శంషీగూడ పరిసర ప్రాంతాలు కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో ఉండటంతో ఆయా ప్రాంతాల్లో కల్లు బాధితులపై ఆరా తీస్తున్నారు. నిమ్స్, గాంధీ హాస్పిటల్స్‌తో పాటు ఇంకెక్కడ చికిత్స పొందుతున్నారన్న వివరాలను ఆయా బస్తీలకు పోలీసులు వెళ్లి సేకరిస్తూనే ఉన్నారు. ఇక్కడ కల్లు తాగి ఇటీవల జిల్లాలకు వెళ్లి ఎవరైనా అక్కడ హాస్పిటల్స్‌లో చేరారా? కల్లు తాగి ఇళ్లలోనే అనారోగ్యంతో ఎంత మంది ఉన్నారు? అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు.

ఇప్పటికే ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోపై వేటు వేసిన ప్రభుత్వం తర్వాత లా అండ్ ఆర్డర్ పోలీసులపై సైతం చర్యలు తీసుకుంటుందన్న ప్రచారం జరుగుతోంది.

విచారణ కోసం వస్తున్న పోలీసులు

పోలీస్ శాఖకు అనుబంధంగా ఉన్న అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో విచారణ చేపడుతున్నారు. ఇందిరానగర్ కల్లు దుకాణం వద్దకు ఒకరి తర్వాత ఒకరు వచ్చి ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? అన్న వివరాలతో స్థానికులను విసిగిస్తున్నట్లు తెలిసింది. ఎవరు వచ్చినా పోలీస్ అని చెబుతుండటంతో ప్రజలు తమను కేసుల్లో ఇరికిస్తారేమోననే భయంతో తెలిసిన వివరాలు చెప్పడానికి కూడా జంకుతున్నారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కార్తీక్, తనవ్ ముందంజ



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): సింధూర్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గుత్తా జ్వాల అకాడమీ షట్లర్లు శుభారంభం చేశారు. శనివారం గచ్చిబౌలిలోని సాయ్ గోపీచంద్ జాతీయ బ్యాడ్మింటన్ అకాడమీలో ప్రారంభమైన ఈ పోటీల్లో అండర్-13 బాలుర సింగిల్స్‌లో ఎం.కార్తీక్ 15-9, 15-10తో కరుణ్ కార్తికేయన్ (గోపీచంద్ అకాడమీ)పై, తనవ్ 15-7, 15-1తో నవతేజపై నెగ్గి ముందంజ వేశారు. వీరితో పాటు ఇతర మ్యాచ్‌ల్లో శౌర్య ప్రతాప్, పార్థివ్ సాయి, సుదీప్ రెడ్డి తదితరులు తొలి మ్యాచ్‌లో విజయాలు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.

రోడ్డుపై మట్టికుప్పలు.. ప్రజల అవస్థలు

- చందానగర్ సర్వీస్ రోడ్డులో పైపులైన్ కోసం తవ్వి వదిలేసిన అధికారులు
- చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్న వైనం
- తీవ్ర ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, వాహనదారులు
- పనులు పూర్తి చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు

చందానగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా చందానగర్ సర్వీస్ రోడ్డులో భారీ పైప్‌లైన్ పనులు ప్రారంభమయ్యాయి. పనుల్లో భాగంగా తవ్విన మట్టిని రోడ్డు పక్కనే వేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే సర్వీస్ రోడ్డు బురదమయంగా మారుతుంది. ముఖ్యంగా చందానగర్‌లోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, ప్రైవేట్ బ్యాంకుల ముందు కనీసం నడవడానికి సైతం వీలులేకుండా పోయింది. కార్యాలయంలోకి వెళ్లడానికి ఉద్యోగుల అవస్థలు పడుతున్నారు. మరోవైపు నెలల తరబడి పనులు చేయడం పట్ల వ్యాపారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల అలసత్వం

ప్రజలు ఇబ్బందులు పడుతున్నా పనులు త్వరితగతిన పూర్తి చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

నిత్యం వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే రోడ్డు పక్కనే మట్టి కుప్పలు, బురద ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని వాహనచోదకులు అంటున్నారు. ప్రమాదల నివారణ కోసం తవ్విన మట్టిని మరోచోటకు తరలించాలని కోరుతున్నారు. ఇప్పటికైనా త్వరితగతిన పైప్‌లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.


చందానగర్ సర్వీస్ రోడ్డులో బురదలో కూరుకుపోయిన వాహనం


రోడ్డు పక్కన ఉన్న మట్టి కుప్పలు


చిన్నపాటి వర్షానికే బురదమయంగా మరిన రోడ్డు

మట్టిని తొలగించాలి



సర్వీస్ రోడ్డులో పైప్ లైన్ కోసం తవ్విన మట్టిని రోడ్డుపైనే వేయడంతో వ్యాపారులకు ఇబ్బందికరంగా మారింది. దుకాణాలకు వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి మట్టిని తొలగించాలి.

\- జనార్ధన్, చందానగర్

ప్రజలు అవస్థలు పడుతున్నారు



రోడ్డును తవ్వి మట్టిని పక్కనే వేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. బ్యాంకులకు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయానికి వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంది. చిన్నపాటి వర్షానికే మట్టి కరిగి రోడ్డంతా బురదమయంగా మారుతుంది.

\- వెంకటేశ్వర్‌రావు, హుడాకాలనీ


కొత్తగా వేసిన రోడ్డును పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

నూతన సీసీ రోడ్డు పరిశీలన

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీ సాయిబాబా టెంపుల్ వద్ద నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును శనివారం కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డుకు ఇరువైపులా అంచుల వద్ద మట్టి వేయాలని, వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానికులు శివరాజ్‌గౌడ్, బ్రహ్మానందగౌడ్, పీఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


జ్యోతిష్య మేళాలో పాల్గొన్న కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ శశిరాజ్ మెహతా తదితరులు

జ్యోతిష్యాన్ని ముందు తరాలకు అందించాలి

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): కామాక్షి బ్రాహ్మణ సంఘం, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రలాజికల్ సైన్సెస్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిజాంపేట్ రోడ్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం జ్యోతిష్య మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ చైర్‌పర్సన్ డాక్టర్ శశిరాజ్ మెహతా మాట్లాడుతూ.. జ్యోతిష్యం ప్రాచీన సంస్కృతి అని, విశ్వవ్యాప్తంగా కోట్ల మంది ప్రజలు ఆదరిస్తున్నారన్నారు. జ్యోతిష్యాన్ని కాపాడుకుంటూ ముందు తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వేల ఏళ్ల క్రితమే జ్యోతిష్య శాస్త్రం ఎన్నో అంశాలకు పరిష్కారం చూపినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా 12 మంది జ్యోతిష్య శాస్త్ర నిపుణుల బృందం ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి పరిష్కార మార్గాలను, విలువైన సూచనలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మారేపల్లి భువనేశ్వరి, సంఘం ప్రతినిధులు రమణి, కల్యాణి, దుర్గాభవాని, జయశ్రీ, కుమారి తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేటర్ సబీహా బేగంకు వినతిపత్రం ఇస్తున్న తులసీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

తులసీనగర్‌లోని సమస్యలు పరిష్కరించాలి

అల్లాపూర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా బేగంను తులసీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు శనివారం కలిశారు. తమ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. కాలనీలో విద్యుద్దీపాలు వెలగకపోవడం, బ్లాక్-ఎ, బ్లాక్-బి లలో తాగునీటి సరఫరాలో తక్కువ ప్రెషర్ వంటి సమస్యలు ఉన్నాయని కార్పొరేటర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంకిత్, విజయ్, దామోదర్ నేత, వెంకట రమణాచారి, శ్రీను, రామారావు, కృష్ణారావు, మోహిత్, శ్రీకాంత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కార్తీక్, తనవ్ ముందంజ


బ్యాడ్మింటన్ ఆడుతున్న క్రీడాకారుడు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): సింధూర్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో గుత్తా జ్వాల అకాడమీ షట్లర్లు శుభారంభం చేశారు. శనివారం గచ్చిబౌలిలోని సాయ్ గోపీచంద్ జాతీయ బ్యాడ్మింటన్ అకాడమీలో ప్రారంభమైన ఈ పోటీల్లో అండర్-13 బాలుర సింగిల్స్‌లో ఎం.కార్తీక్ 15-9, 15-10తో కరుణ్ కార్తికేయన్ (గోపీచంద్ అకాడమీ)పై, తనవ్ 15-7, 15-1తో నవతేజపై నెగ్గి ముందంజ వేశారు. వీరితో పాటు ఇతర మ్యాచ్‌ల్లో శౌర్య ప్రతాప్, పార్థివ్ సాయి, సుదీప్ రెడ్డి తదితరులు తొలి మ్యాచ్‌లో విజయాలు నమోదు చేశారు. ఈ నెల 15వ తేదీ వరకు జరిగే ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 600 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.

డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ
- రూ.2.15 కోట్ల పనులకు శంకుస్థాపన


హఫీజ్‌పేట్‌లో పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

చందానగర్, మియాపూర్ 12(ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. హఫీజ్‌పేట్, చందానగర్, మియాపూర్ డివిజన్లలో రూ.2.15 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు కార్పొరేటర్లు మంజులారఘునాథ్‌రెడ్డి, పూజితాజగదీశ్వర్‌గౌడ్, ఉప్పలపాటి శ్రీకాంత్, హఫీజ్‌పేట్ డివిజన్ జలమండలి మేనేజర్ నారాయణతో కలిసి ఎమ్మెల్యే గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామన్నారు. ప్రజలకు మురుగునీటి, తాగునీటి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. కాలనీల్లో సమస్యలు ఉంటే కార్పొరేటర్లకు లేదా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్మించి ప్రజలకు అందజేయాలని అధికారులకు సూచించారు. కాలనీల్లో మౌలిక వసతుల కల్పనలో రాజీపడకుండా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు. చెరువులను సుందీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

కుండికుంట చెరువు సందర్శన..

గచ్చిబౌలి, జూలై 12(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి డివిజన్ మసీదుబండలోని కుండికుంట చెరువును సహి ఎన్‌జీఓ కల్పన రమేష్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనుల్లో భాగంగా శనివారం ఎమ్మెల్యే గాంధీ చెరువు కట్టపై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. చెరువుల సుందరీరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుదామని, చెరువుల జలకళతో గ్రామీణ వాతారణం నెలకొల్పడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు.


ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో అభివాదం చేస్తున్న ఎంపీలు ఆర్ కృష్ణయ్య, ఈటల రాజేందర్ తదితరులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

- ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేయాలి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో ఎంపీలు కృష్ణయ్య, ఈటల

కవాడిగూడ, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి.. దాని స్థానంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పలువురు రాజకీయ పార్టీ నేతలు, వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాకు ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా తన గొంతు వినిపిస్తానన్నారు. ఈటల మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయకపోతే ప్రభుత్వాలు స్తంభించిపోయే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో మార్పు రావాలన్నారు. రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికలలోపే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.

బీసీ జాబితా నుంచి తొలగించిన కులాలను తిరిగి చేర్చాలి

- టీపీసీసీ లేబర్ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గోకర్ల లక్ష్మీనారాయణ

కూకట్‌పల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో శ్రీకాకుళం నుంచి వలస వచ్చిన తూర్పు కాపులతో సహా 27 కులాలను బీసీ జాబితాలో చేర్చాలని టీపీసీసీ లేబర్‌సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, రాష్ట్ర తూర్పుకాపు సంఘం ఉపాధ్యక్షుడు గోకర్ల లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం మూసాపేటలో ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 27 కులాలను బీసీ జాబితా నుంచి తొలగించడంతో వారు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మంది తూర్పుకాపులు గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాలలో స్థిరపడ్డారని, వారిని బీసీ జాబితా నుంచి తొలగించడంతో రిజర్వేషన్‌లు అందకపోవడంతో వారి కుటుంబాలు నష్టపోతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ నిర్ణయాలపై పునరాలోచించి అర్హులైన వారందరినీ తిరిగి బీసీ జాబితాలో చేర్చాలని కోరారు. దీనిపై హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 మాసాలు పూర్తయిందని, వీలైనంత త్వరగా ఆ కులాలను బీసీ జాబితాలో చేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జీవిత పాఠాలు నేర్పేది వైఫల్యాలే

ఐఐఐటీ స్నాతకోత్సవంలో నీతి ఆయోగ్ సభ్యులు దేబ్‌జానీ ఘోష్


కార్యక్రమంలో పాల్గొన్న దేబ్‌జానీ ఘోష్ తదితరులు

హైదరాబాద్ సిటీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): ప్రయత్నించి విఫలం కావడం తప్పుకాదని, వైఫల్యాలే ఎక్కువగా జీవిత పాఠాలు నేర్పుతాయని నీతి ఆయోగ్ సభ్యురాలు, నీతి ఫ్రంటైర్ టెక్ హబ్ చీఫ్ ఆర్కిటెక్ట్, మాజీ నాస్కామ్ ప్రెసిడెంట్ దేబ్‌జానీ ఘోష్ అన్నారు. గచ్చిబౌలి గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీహెచ్) 24వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. బీటెక్ సీఎస్‌సీలో గోల్డ్ మెడల్ సాధించిన వినీత్ భట్, బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు సాధించిన రేవంత్ కుమార్ గుండంలకు పతకాలు అందించారు. కంప్యుటేషన్ ఇన్ నేచురల్ సైన్స్‌లో పరిశోధన పత్రాలు అందజేసిన పీహెచ్‌డీ విద్యార్థి ప్రదీప్‌కుమార్‌కు బన్యన్ అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి జీవితంలో ఓ లక్ష్యం ఉండాలన్నారు. తాను విదేశాల నుంచి స్వదేశానికి వచ్చి గ్రామీణ స్థాయికి టెక్నాలజీని చేర్చాలన్న లక్షంతో పనిచేశానని గుర్తు చేసుకున్నారు. నేటి టెక్నాలజీ యుగంలో సోషల్ నెట్‌వర్క్ ముఖ్యమే కానీ, దానికన్నా ఎక్కువగా మానవ సంబంధాలకు విలువ ఇవ్వాలని సూచించారు. గవర్నింగ్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ అశోక్ ఝున్‌ఝున్‌వాలా మాట్లాడుతూ.. సమాజాన్ని చూసి నేర్చుకుంటూ ప్రయాణం కొనసాగించాలన్నారు. ప్రొఫెసర్ పీజే నారాయణన్, సైబర్ సెక్యూరిటీ నిపుణులు సందీప్ శుక్లా తదితరులు పాల్గొన్నారు.

26న మంద కృష్ణమాదిగకు సన్మానం

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల పాటు పోరాటం చేసి పద్మశ్రీ అందుకున్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణను ఈ నెల 26న సన్మానించనున్నట్లు మాధవరం కాంతారావు తెలిపారు. కూకట్‌పల్లి స్వచ్ఛభారత్ అభియాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.

17న దేవీనగర్ పోచమ్మ ఆలయంలో బోనాల వేడుకలు

కూకట్‌పల్లి, జూలై 12(ఆంధ్రజ్యోతి): ఆషాఢ మాసంలో నిర్వహించే దేవినగర్ పోచమ్మ బోనాల వేడుకలను ఈ నెల 17న వైభవంగా నిర్వహిస్తున్నామని దేవాలయ కమిటీ సభ్యులు రాంచందర్ రావు, తులసీరావు తెలిపారు. శనివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కలిసి బోనాల ఉత్సవాలకు రావాలని వారు ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, కార్పొరేటర్లు జూపల్లి లక్ష్మీనారాయణ, మాధవరం రోజాదేవి రంగారావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు.

నేడు జేఎన్‌టీయూలో బోనాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 12(ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ క్యాంపస్‌లోని రేణుకా ఎల్లమ్మ బోనాలు ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఉద్యోగులు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి క్యాంపస్ రెసిడెంట్ క్వార్టర్స్ నుంచి ఉద్యోగులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు హాజరై బోనాల వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

రెవెన్యూ అధికారుల స్వాధీనంలోకి బసవతారకనగర్

రాయదుర్గం, జూలై 12(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బసవతారకనగర్ సర్వే నంబర్ 37లో రెవెన్యూ అధికారులు బోర్డులు ఏర్పాటు చేశారు. ఇద్దరు ప్రైవేటు వ్యక్తుల మధ్య గొడవలు జరుగుతున్న నేపథ్యంలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకు బోర్డులు ఏర్పాటు చేశామని రెవెన్యూ అధికారులు తెలిపారు. బసవతారకనగర్ బస్తీకి సంబంధించి 8 ఎకరాల భూమిలో ప్రశాంత వాతావరణం కల్పించేందుకే తాము స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

కల్తీ కల్లు.. ఇంకా ఎక్కడెక్కడ?

- కూకట్‌పల్లి పరిసరాల్లో అధికారుల తనిఖీలు

హైదర్‌నగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): బస్తీల్లో కల్లు దుకాణాలపై ప్రభుత్వ అధికార యంత్రాంగం దృష్టి సారించింది. కూకట్‌పల్లి కల్తీ కల్లు ఘటనలో ఇప్పటికే తొమ్మిది మంది చనిపోవడం, బాలానగర్ ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో వేణుకుమార్‌పై సర్కారు సస్పెన్షన్ వేటు వేయడంతో ఇతర శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. ఎక్సైజ్ శాఖతో పాటు, పోలీస్ శాఖలో లా అండ్ ఆర్డర్, ఎస్‌వోటీ, ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచి, నార్కోటిక్స్, విజిలెన్స్ అధికారుల మొద్దు నిద్రపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్లు తాగి చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుండటంతో కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్స్ ఎస్‌హెచ్‌వోలతో పాటు ఆయా సెక్టార్ల ఎస్సైలకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. హైదర్‌నగర్, సర్దార్ పటేల్‌నగర్, ఇందిరానగర్‌లో కల్లు దుకాణాలు అన్నీ ఒకే వ్యక్తి నిర్వాహణలో కొనసాగుతున్నాయి. సదరు వ్యక్తి అధికార పార్టీలో ఉండటంతో అప్పుడప్పుడు కల్లు దుకాణాలపై ప్రజలు ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకునే వారు కాదన్న విమర్శలు స్థానికంగా పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి.


ఇందిరానగర్‌లోని కల్లు దుకాణం


గతంలోనూ ఇద్దరి మృతి..

నిత్యం కల్లు కాంపౌడ్స్‌లో గొడవలు జరుగుతున్నా పెట్రోలింగ్ పోలీస్‌లు అటువైపు కన్నెత్తి చూడరని స్థానికులు చెబుతున్నారు. ఒక్క ఇందిరానగర్ దుకాణంలో కల్లు తాగి నలుగురు చనిపోవడంతో ఆ పరిసర ప్రాంతాల్లోని బస్తీల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఏడేళ్ల క్రితం హైదర్‌నగర్ కల్లు దుకాణంలో కల్తీ కల్లు తాగి ఇద్దరు మృతి చెందినా సమస్య పెద్దది కాకుండా పోలీస్‌లను మేనేజ్ చేశారని చెబుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో ఉంటూ నిర్వాహకులు వ్యాపారం చేస్తుంటారని కూకట్‌పల్లి పరిసర ప్రాంత ప్రజలకు తెలుసు. కల్తీకల్లు వ్యాపారం సాగిస్తున్న సదరు నిర్వాహకుడు ఇచ్చే ఆమ్యామ్యాలకు లోబడి అధికారులు ఎవ్వరూ సదరు దుకాణాల వైపు వెళ్లరని స్థానికులు ఆరోపిస్తున్నారు. హైదర్‌నగర్ ప్రాంతం కేపీహెచ్‌బీ పీఎస్, శంషీగూడ పరిసర ప్రాంతాలు కూకట్‌పల్లి పీఎస్ పరిధిలో ఉండటంతో ఆయా ప్రాంతాల్లో కల్లు బాధితులపై ఆరా తీస్తున్నారు. నిమ్స్, గాంధీ హాస్పిటల్స్‌తో పాటు ఇంకెక్కడ చికిత్స పొందుతున్నారన్న వివరాలను ఆయా బస్తీలకు పోలీసులు వెళ్లి సేకరిస్తూనే ఉన్నారు. ఇక్కడ కల్లు తాగి ఇటీవల జిల్లాలకు వెళ్లి ఎవరైనా అక్కడ హాస్పిటల్స్‌లో చేరారా? కల్లు తాగి ఇళ్లలోనే అనారోగ్యంతో ఎంత మంది ఉన్నారు? అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు. ఇప్పటికే ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వోపై వేటు వేసిన ప్రభుత్వం తర్వాత లా అండ్ ఆర్డర్ పోలీసులపై సైతం చర్యలు తీసుకుంటుందన్న ప్రచారం జరుగుతోంది.

విచారణ కోసం వస్తున్న పోలీసులు

పోలీస్ శాఖకు అనుబంధంగా ఉన్న అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో విచారణ చేపడుతున్నారు. ఇందిరానగర్ కల్లు దుకాణం వద్దకు ఒకరి తర్వాత ఒకరు వచ్చి ఎలా జరిగింది? ఎప్పుడు జరిగింది? అన్న వివరాలతో స్థానికులను విసిగిస్తున్నట్లు తెలిసింది. ఎవరు వచ్చినా పోలీస్ అని చెబుతుండటంతో ప్రజలు తమను కేసుల్లో ఇరికిస్తారేమోనని భయంతో తెలిసిన వివరాలు చెప్పడానికి కూడా జంకుతున్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు



పేట్‌బషీరాబాద్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : కొంపల్లి విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలోని ఈ కింది ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ శ్రీనివాసులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హనుమాన్ కాంటా, ఆదిత్య వుడ్ రోడ్డు, అయ్యప్ప కాలనీ రోడ్డు నం. 1,2 , భారత్ పెట్రోల్‌బంక్ రోడ్డు, దక్కన్‌కుంట వెనుక రోడ్డు, మసీద్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హర్యానా కాంటారోడ్డు, గణేష్ టెన్‌పాల్‌రోడ్డు, వెంకట్‌రమణ రోడ్డు, ఐడియా రోడ్డు నెం. 1,2ల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.



తల్లిదండ్రులకు చిన్నారులను అప్పగించిన పోలీసులు

తప్పిపోయిన చిన్నారులు తల్లిదండ్రులకు అప్పగింత

జీడిమెట్ల, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి తప్పిపోయిన ఇద్దరు బాలురును జీడిమెట్ల పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం... శనివారం ఉదయం 9.30కి ఇంటి నుంచి తప్పిపోయిన చిన్నారులు సంజయ్‌గాంధీనగర్ ప్రాంతంలో దుస్తులు లేకుండా తిరుగుతుండగా, స్థానిక యువకుడు ఉప్పలి శ్రీకాంత్ గుర్తించాడు. వారిని వెంటనే జీడిమెట్ల పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాడు. సీఐ గడ్డం మల్లేష్ చిన్నారులకు టిఫిన్ తినిపించి, కొత్త దుస్తులు తెప్పించి తొడిగించారు. చిన్నారుల ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టగా వాటిని చూసిన పిల్లల తల్లిదండ్రులు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి వారు తమ పిల్లలు సోహన్(7), అభియజ్(5)లు అని చెప్పారు. దీంతో పోలీసులు వారిని తల్లి షెహనాజ్‌కు అప్పగించారు. బాధ్యతగా పిల్లలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి అప్పగించిన శ్రీకాంత్‌ను సీఐ అభినందించారు.



కాలనీవాసులతో కలిసి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

'ప్రణీత్ ఆంటిలియా' రోడ్డు సమస్యను పరిష్కరిస్తా

● కాలనీవాసులకు మాజీ ఎమ్మెల్యే కూన హామీ

నిజాంపేట, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : ప్రణీత్ ఆంటిలియా కాలనీ రోడ్డు సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీ నుంచి కాకుండా మరో ప్రాంతం నుంచి రోడ్డు వేసేలా చూస్తానని ఆయన అన్నారు. ప్రణీత్ ఆంటిలియా కాలనీ మీదుగా పాతహైదరాబాద్ రోడ్డు ఉందని, దానిని పునరుద్ధరిస్తామంటూ హైడ్రా అధికారులు గత నెల 24న కాలనీ ప్రహరీని ఒక చోట కూల్చివేశారు. హైడ్రా చర్యను నిరసిస్తూ కాలనీ వాసులు ధర్నా కూడా చేశారు. అయితే, కాలనీ నుంచి పాత రోడ్డు ఉందని, రోడ్డును పునర్నిర్మిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ దానికి సంబంధించిన వివరాలను నాలుగురోజుల క్రితం వెల్లడించారు. దీంతో కాలనీవాసులు సమస్యను మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు ఆయన శనివారం కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులతో కలిసి ప్రణీత్ ఆంటిలియా కాలనీ పర్యటించి, హైడ్రా అధికారులు కూల్చివేసిన ప్రహరీని పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యను అధికారులతోపాటు ప్రభుత్వ పెద్దల వద్దకు తీసుకెళ్తానన్నారు. ఆంటిలియా కాలనీ వెనుక భాగంలో ఉన్న సర్వే నెంబరు 170, 41,42లు మొదలుకొని, సర్వే నంబరు52, 54 మీదుగా 100 ఫీట్ల ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు ఉంటుందని, ఆ ప్రాంతం నుంచి రోడ్డు ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని శ్రీశైలంగౌడ్ అన్నారు. అధికారులు అనవసరంగా ఆంటిలియా కాలనీవాసులను ఇబ్బంది పెడుతున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో నిజాంపేట వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, అంటిలియా అసోసియేషన్ ప్రెసిడెంట్ మహేశ్వరరెడ్డి, జనరల్‌సెక్రటరీ నాగేశ్వర రావు, కాలనీ అసోసియేషన్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

'సమాధుల తోటను మంజూరు చేయించండి'

నిజాంపేట, జూలై 12 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ఉంటున్న క్రైస్తవుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ కౌలన్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని పలు క్రైస్తవ సంఘాల సభ్యులు, చర్చి పాస్టర్లు శనివారం ఆయనను కలిసి క్రైస్తవులకు సమాధుల తోట, కమ్యూనిటీహాల్ మంజూరు చేయించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని వినతిపత్రం సమర్పించారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి క్రైస్తవులకు అందాల్సిన అన్ని సంక్షే మ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు రవికుమార్, సత్య, రామచందర్‌నాయక్, పాస్టర్లు దయా నిధి, పరిశుద్ధరావు, జీవీరావు, మురళీనాయక్ పాల్గొన్నారు.

'డంపింగ్ యార్డ్‌ను వెంటనే తరలించాలి'

నిజాంపేట్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబరు 186లో కొనసాగుతున్న డంపింగ్ యార్డ్‌ను వెంటనే ఇక్కడ నుంచి తరలించాలని నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్‌తో పాటు అక్కడ ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌వాసులు డంపింగ్ యార్డ్ వద్ద శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్‌రూమ్ వాసులు మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ పక్కనే తాము నివాసం ఉంటున్నామని, ఇక్కడే రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీ నిర్మాణం కూడా జరిగిందన్నారు డంపింగ్ యార్డు వల్ల తమ ఆరోగ్యం దెబ్బ తింటోందని, వెంటనే ఇక్కడ నుంచి వేరే ప్రాంతానికి తరలించాలని కోరారు.

ఒకే బైక్‌పై నలుగురి ప్రయాణం



కుత్బుల్లాపూర్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనదారులు నిబంధనలు పాటించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారనడానికి ఇదో ఉదాహరణ. ఇద్దరు మాత్రమే ప్రయాణించాల్సిన వాహనంపై ప్రమాదకంగా ఇలా నలుగురు వెళ్తూ ఇతర వాహనదారులకు ఆందోళన కలిగిస్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 రింగురోడ్డు వద్ద ఓ వ్యక్తి ముందు ట్యాంక్‌పై ఒక బాబును, వెనుక సీటుపై ఇద్దరు మహిళలను ఎక్కించుకుని వెళ్లాడు. ప్రమాదమని తెలిసి కూడా పరిమితికి మించి ఇలా ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని పలువురు సూచిస్తున్నారు.

పనులు పూర్తికాక పరేషాన్!

- భగత్‌సింగ్‌నగర్‌లో సగంలోనే నిలిచిన సీసీ రోడ్డు పనులు
- తవ్వి వదిలేసిన రోడ్డుపై రాకపోకలకు అవస్థలు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు



పనులు నిలిచిన రోడ్డు ఇదే



ఇటీవల ఓ వాహనదారుడు ప్రమాదానికి గురైంది ఇక్కడే..

కుత్బుల్లాపూర్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : 'కొండ నాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడింది' అన్న చందంగా మారింది చింతల్ డివిజన్‌లోని భగత్‌సింగ్‌నగర్ వాసుల పరిస్థితి. ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి ఆ బస్తీ ప్రజల పాలిట శాపంగా మారింది. భగత్‌సింగ్‌నగర్‌లో ఉమ్మడి రాష్ట్రంలో వేసిన రోడ్లు శిథిలావస్థకు చేరాయి. దీంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనాలకు అధికారులు స్పందించారు. చికెన్ సెంటర్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు సుమారు రూ.50 లక్షలు కేటాయించి మూడు నెలల క్రితం పనులు ప్రారంభించారు.

● రోడ్డు నిర్మాణం పూర్తి వేసిన కాంట్రాక్టర్ చికెన్ సెంటర్, ఫొటో స్టూడియో సమీపంలో సుమారు 150 మీటర్ల మేర సీసీ రోడ్డు వేయకుండా వదిలేశాడు. తవ్వి వదిలేసిన ఆ రోడ్డుపై వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కంకర తేలి ఉండటంతో పాదచారులు ఆ రోడ్డుపై నడిచి వెళ్లలేకపోతున్నారు. తప్పని సరి పరిస్థితిలో పిల్లలను ద్విచక్రవాహనంపై పాఠశాలకు తీసుకెళ్తున్న ఓ వ్యక్తి అదుపు తప్పి పడిపోయాడని, అదృష్టవశాత్తూ పిల్లలకు ఎలాంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు. మరో పది రోజుల్లో భగత్ సింగ్‌నగర్‌లో బోనాల పండగ ఉందని, ఈ గుంతల రోడ్డుపై బోనాల ఉత్సవాలను ఎలా జరుపుకోవాలని పలువురు ప్రశ్నిస్తున్నారు. శుక్రవారం స్థానికులంతా నిలిచిపోయిన రోడ్డు పనుల వద్ద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే పనులను పూర్తి చేయించాలని అధికారులను డిమాండ్‌చేశారు.



పనులను పూర్తి చేయాలని నిరసన తెలుపుతున్న బస్తీవాసులు

అదుపుతప్పి పడిపోతున్నారు



గతంలో శిథిలమైన రోడ్డు వల్ల ఇబ్బంది ఉన్నా... సాఫీగా రాకపోకలు సాగించేవాళ్లం. పనులను ప్రారంభించిన అధికారులు.. ఆ తర్వాత ఆ రోడ్డు పనులు ఎంత వరకు జరిగాయి, ఎలా వేస్తున్నారనేది ఒక్కసారి కూడా పరిశీలించలేదు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్ పనులను ఇష్టానుసారంగా చేయిస్తున్నాడు. తవ్వి వదిలేసిన రోడ్డుపై వాహనదారులు అదుపుతప్పి పడి గాయాలకు గురవుతున్నారు.

రాంచంద్రారెడ్డి, స్థానికుడు

ఉన్నతాధికారులు స్పందించాలి



మా బస్తీలో దశాబ్దాల తర్వాత రోడ్లు వేయిస్తున్నందుకు సంబు రపడ్డాం. అయితే, ఇలా సగంలోనే పనులు నిలిపి వేయడంతో ఇబ్బందులు పడుతున్నాం. తవ్వి వదిలేసిన రోడ్డుపై బోనాల ఊరేగింపు ఎలా జరుపుకొనేది. ఉన్నతాధికారులు స్పందించి త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయించాలని కోరుతున్నా.

- సత్తయ్యగౌడ్, స్థానికుడు



అంబీర్ చెరువు పక్కన చెత్తచెదారాన్ని తొలగిస్తున్న సంస్థ ప్రతినిధులు

అంబీర్ చెరువు వద్ద కొనసాగిన 'సేవ్ ది లేక్'

నిజాంపేట, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : 'సేవ్ ది లేక్' కార్యక్రమంలో భాగంగా లైఫ్ చారిటబుల్ ట్రస్ట్, ఒరాకిల్ కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ప్రగతినగర్‌లోని అంబీర్ చెరువు పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇరు సంస్థలకు చెందిన ప్రతినిధులు, సిబ్బంది కలిసి చెరువు చుట్టూ ఉన్న చెత్తా, చెదారం, వాకింగ్ ట్రాక్‌పై పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, కలుపు మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమానికి అంబీర్ వాకర్స్ అసోసియేషన్, యూత్ సేవా ప్రగతినగర్ లేక్యూ కాలనీ సభ్యులు, విటి వివో వలంటరీ సంస్థ నుంచి మద్దతు లభించింది. అలాగే, నిజాంపేట కార్పొరేషన్ సిబ్బంది కూడా సహకారం అందించారు. కార్యక్రమంలో లైఫ్ చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రశాంత్ కుమార్, ఒరాకిల్ సంస్థ ప్రతినిదులు, పలువురు ఎన్‌జీఓ వలంటీర్లు రాధ, శాస్త్రీ, సంజయ్, గోవిందరాజు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు

చదువుకోమని మందలించినందుకు బాలుడి ఆత్మహత్య

రాజేంద్రనగర్, జూలై 12(ఆంధ్రజ్యోతి): చదువుకోమని తల్లి మందలించినందుకు మనస్తాపం చెందిన బాలుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హైదర్‌గూడకు చెందిన సునీల్(19) పదో తరగతి పరీక్షలు తప్పి ఇంటి వద్దే ఉంటున్నాడు. మంచిగా చదివి 10 వ తరగతి పూర్తి చేయాలని తల్లి తరచూ చెప్పేది. ఇదే విషయమై శనివారం ఉదయం కుమారుడిని చదువుకోమని మందలించింది. దాంతో మనస్తాపం చెందిన సునీల్ ఇంట్లోకి వెళ్లి ఉరి వేసుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలింగా.. అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాలో అభివాదం చేస్తున్న ఎంపీలు ఆర్ కృష్ణయ్య, ఈటల రాజేందర్ తదితరులు

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిమాండ్లను నెరవేర్చాలి

● మహాధర్నాలో ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల

కవాడిగూడ, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి.. దాని స్థానంలో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని పలువురు రాజకీయ పార్టీ నేతలు, వివిధ సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద చేపట్టిన మహాధర్నాకు ఎంపీలు ఆర్.కృష్ణయ్య, ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, పైడి రాకేష్‌రెడ్డి, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పార్లమెంట్ వేదికగా తన గొంతు వినిపిస్తానన్నారు. ఈటల మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పనిచేయకపోతే ప్రభుత్వాలు స్తంభించిపోయే పరిస్థితులు ఉన్నాయని హెచ్చరించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల్లో మార్పు రావాలన్నారు. రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికలలోపే ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని చెప్పారు.



కొంపల్లిలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



గండిమైసమ్మ చౌరస్తాలో క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

రాహుల్, రేవంత్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

పేట్‌బషీరాబాద్/దుండిగల్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నిల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో శనివారం లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

● కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భైరి ప్రశాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ, ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు బాణసంచాలు కాల్చి, సంబురాలు జరుపుకున్నారు.

● జీడిమెట్ల డివిజన్‌లో రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కుత్బుల్లాపూర్ ఏ-బ్లాక్ అధ్యక్షుడు బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు బొదిగ బాలప్ప, మధుసూదన్‌రెడ్డి, పి.సందీప్‌గౌడ్, అనిల్, ఆంజనేయులు, స్వప్న లక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు నవీన్‌రెడ్డి ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మేడ్చల్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భిక్షపతిగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, మైసగారి శ్రీనివాస్, మైనార్టీ నాయకుడు మహ్మద్ అక్బర్, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరిలా రహదారి



కొంపల్లిలో ప్రధాన రహదారిపై నిలిచిన వర్షం నీరు

పేట్‌బషీరాబాద్, జూలై 12 (ఆంధ్రజ్యోతి) : శనివారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి కొంపల్లి మున్సిపల్ ప్రధాన రహదారి గోదావరిలా మారింది. దీంతో ఆ మార్గంలో వెళ్లే ప్రయాణికులు, షాపులకు వచ్చే వ్యాపారులు, వినియో గదారులు ఆ నీటిలో నుంచే నడిచివెళ్లేందుకు అవస్థలు పడ్డారు. ఈ రోడ్డులో ఎత్తు, పల్లాలు ఉండంతోనే వర్షం పడినప్పుడల్లా పరిస్థితి ఇలానే ఉంటోందని స్థానికులు వాపోతు న్నారు. అధికారులు స్పందించి రహదారిలో నీరు నిలిచిపోకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

సీపీఆర్‌తో ప్రాణాలను కాపాడొచ్చు

● స్టార్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ గోపీచంద్ మన్నం



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

పేట్‌బషీరాబాద్, జూలై 12 (ఆంధ్రజ్యోతి): ఎవరికైనా గుండెపోటు వస్తే సీపీఆర్‌తో ప్రాణాలు కాపాడే అస్కారం ఉంటుందని ప్రముఖ కార్డియా థెరలాజిస్ట్, స్టార్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ గోపీచంద్ మన్నం అన్నారు. శనివారం జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్రా అకాడమి సమావేశ మందిరంలో , సుచిత్రా అకాడమీ స్టార్ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన జీవీకే, ఈఎంఆర్ఐ, జీహెచ్ఎస్ డైరెక్టర్, ప్రముఖ కార్డియా థెరలాజిస్ట్ డాక్టర్ జీవీ రమణారావు ఆయూష్ ఎమర్జెన్సీ సర్వీస్ వ్యవస్థాపకుడు డాక్టర్ రాహుల్‌కట్టా , సుచిత్రా అకాడమి ఫౌండర్ డైరెక్టర్ ప్రవీణ్‌రాజులు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సీపీఆర్ అనే ఆయుధంతో గుండెపోటు వచ్చిన వారిని బతికించే అవ కాసం ఉందన్నారు. మొదటగా సీపీఆర్ అనే ప్రక్రియ విద్యార్థి దశలో ఉన్నప్పుడే అవగాహన కల్పించడం ద్వారా ఆస్పత్రికి వెళ్లే లోపు వారికి గుండె కొట్టుకునే విధంగా చేయడం సాధ్యమవుతుందన్నారు. సగటున సంవత్సరానికి రెండు లక్షల మంది గుండె సంబంధిత వ్యాధులతో మరణిస్తున్నారని, అందులో కార్డియాక్ తీవ్రంగా అటెక్ అవుతోందని తెలిపారు. ఎంపవర్, యాక్ట్ సేవ్ అనే థీమ్‌తో ఈ క్యాంపియన్ హైదరాబాద్‌లో లక్ష మందికి పైగా విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే నేర్చు కోగలిగితే మంచి భవిష్యత్తు ఉందన్నారు. అంతకు ముందు సీపీఆర్ థీమ్ గీతాలు, లైటింగ్, సీపీఆర్ ప్రాధాన్యతను ప్రతిబించే డ్యాన్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.